విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తున్నాం

- స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- కార్యక్రమంలో పాల్గొన్న భవానీ రవికుమార్, వెంకటశివుడు యాదవ్
- 500మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- నగర పరిశుభ్రతలో ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి




అనంతపురం,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మూడవ శనివారం సందర్భంగా నగరంలోని సూర్య నగర్ రోడ్ లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత డివైడర్ల మధ్యలో మొక్కలు నాటారు. మొత్తం ఇవాళ ఒక్కరోజు 500 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని అధికారులు ప్రజలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని.. ఇందులో భాగంగా ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం సాగుతోందన్నారు. నగర పరిశుభ్రతలో ప్రజలు సహకరిస్తేనే సాధ్యమవుతుందన్నారు. చెత్త రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వేయవద్దని తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఏడాది కాలంలోనే నగరంలో 95శాతం ప్లాస్టిక్ ని నిరోధించామని.. ఆరు నెలలుగా మున్సిపల్, విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని.. ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి సీనియర్ నాయకుడు సింగవరం రవి, మాజీ కార్పొరేటర్ రాజారావు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు తమ్మినేని శ్రీవర్ధన్, గోపాల్ గౌడ్, రూపనగుడి రవి రాయల్, దాడి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ శ్యాంప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాధ్ రెడ్డి




పుట్టపర్తి,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

సత్యసాయి జిల్లా అభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రజాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్గా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్యాం ప్రసాద్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కలెక్టర్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యసాయి జిల్లా కలెక్టర్ గా రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని నూతన కలెక్టర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాజీ మంత్రి తో ప్రస్తావించారు. జిల్లా అభివృద్ధికి స్థానికంగా మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని జిల్లా కలెక్టర్ కు మాజీ మంత్రి, డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. అదేవిధంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలు నవంబర్ మాసంలో ప్రారంభం కానున్నాయని అందుకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు విన్నవించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కలెక్టర్ కు వివరించారు. సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాల నాటికి పుట్టపర్తి మున్సిపాలిటీలో వంద శాతం అభివృద్ధి పనులు పూర్తి చేసేలా జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతి వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి సూచన మేరకు సత్యసాయి ట్రస్ట్ సహకారంతో జిల్లా అధికారులతో అతి త్వరలో సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు . ప్రతి ఒక్కరి సహకారంతో సత్యసాయి జిల్లా అభివృద్ధితోపాటు పుట్టపర్తి లో జరిగే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో నూతన బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పుష్పగుచ్ఛం అందజేసి సత్య సాయి బాబా చిత్రపటాన్ని బహూకరించి కలెక్టర్ ను శాలువతో సత్కరించారు. ఎమ్మెల్యే పల్లి సింధుర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక పుట్టపర్తి టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ ఓబులేసు , బెస్త చలపతి సుబ్రమణ్యం, శుభచంద్ర, గంగాధర్ నాయుడు, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## 47వ డివిజన్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన దగ్గుపాటి



అనంతపురం,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

అనంతపురం వైసీపీ అధినేత జగన్ రెడ్డికి కూల్చడాలు తప్ప.. నిర్మించడాలు తెలియవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. నగరంలోని 47వ డివిజన్ పరిధిలోని రంగస్వామి నగర్ లో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే స్థానికంగా ఎంత మేర రేషన్ కార్డులు పంపిణీ చేశారన్న విషయాన్ని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో 71, 867 రేషన్ కార్డులు ఉండగా.. ఇప్పటికే 45శాతం వరకు పూర్తైందని.. మిగిలిన వారికి నెలాఖరులోపు పూర్తి చేస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విజన్ తో మొత్తం డిజిటలైజేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా అంతా డిజిటలైజేషన్ ఉంటుందన్నారు. దీపావళి కానుకగా ప్రధానమంత్రి మోడీ జీఎస్టీ తగ్గించారన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని రెండింటికి తగ్గించారన్నారు. ప్రస్తుతం 5, 18 శాతం మాత్రమే జీఎస్టీ స్లాబ్ లు ఉంటాయన్నారు. పేద మధ్యతరగతి వర్గాలు వాడే వస్తువుల మీద జిఎస్టి పూర్తిస్థాయిలో తగ్గించారన్నారు. మరికొన్నింటి మీద 18 నుంచి 5శాతానికి తగ్గించినట్లు చెప్పారు. దీనివలన ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని.. ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలను ఎక్కడా ప్రైవేటైజేషన్ చేయలేదని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొచ్చిన మెడికల్ కళాశాలల నిధులను పక్కదారి పట్టించారన్నారు. ఎక్కడకక్కడ అసంపూర్తిగా భవనాలు నిర్మించారన్నారు. వాటికి కనీసం బిల్లులు కూడా చెల్లించని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిపిపి మోడల్లో మెడికల్ కళాశాల నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇది మొత్తం ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. పిచ్చి తుగ్లక్ పాలనతో ఐదేళ్లపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేశారని.. మొత్తం 11లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి పోయారన్నారు. లిక్కర్ స్కామ్ లో వచ్చిన డబ్బులు అలాగే ప్రజల సొమ్ముతో సినిమాలు తీశారంటూ విమర్శలు చేశారు. విశాఖ ఋషికొండపై 500కోట్ల ప్రజా సొమ్ముతో ప్యాలెస్ నిర్మించుకున్నారన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇండస్ట్రీ కూడా తీసుకురాలేదని విమర్శలు చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు. రానున్న 15 నెలల్లో ఏపీని ప్రపంచంలోనే నెంబర్-1 నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ తహసిల్దార్ హరికుమార్, పార్లమెంట్ అంగన్వాడి అధ్యక్షురాలు, క్లస్టర్ ఇంచార్జ దలవాయి రమాదేవి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు నరేంద్ర చౌదరి, దాడి శ్రీనివాసులు, చేపల హరి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా అనంత జిల్లా నూతన కలెక్టర్ ఆనంద్.



అనంతపురం,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఓ. ఆనంద్ ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం.(అనంత ప్రభ ).అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఆఫీసు లో ఉన్న కలెక్టర్ ఆనంద్ ను శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ డిజిపి శంకర్ రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి లు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. వెనుకబడిన అనంతపురం జిల్లాకు ఆనంద్ కలెక్టర్ గా రావడం ఎంతో గర్వకారణమని వారు కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు,పలు అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా కొనసాగిస్తూ అనంత జిల్లా అభివృద్ధికి పనిచేసి ప్రజల మన్ననలు పొందేలా మీ పాత్ర పోషించాలని నూతన కలెక్టర్ ను వారు కోరారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ,అనంత జిల్లా తనకు కొత్త అయినప్పటికీ ఈప్రాంతం ,ఇక్కడి ప్రజలు ఎంతో ఇష్టమన్నారు. ఇలాంటి జిల్లాలో తాను కలెక్టర్ గా పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని,జిల్లా అభివృద్ధికి పనిచేస్తూ ,ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, ప్రజల సహకారంతో ప్రతి ఒక్కరితో కలసి మెలసి పనిచేసి జిల్లాను ప్రజల అభివృద్ధి బాటలో నడిపిస్తానని కలెక్టర్ ఆనంద్ ఈ సందర్భంగా వారితో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు

## అభా ఐడి,అపార్ ఐడి పై అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ



కూడేరు ,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని కూడేరు -1 అంగన్వాడి కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ శనివారం రోజున అంగన్వాడి టీచర్ల తో ఆభా మరియు ఆపార్ ఐడి పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భవతులు బాలింతలు మరియు అంగన్వాడి టీచర్లు హాజరయ్యారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ ప్రసంగిస్తూ మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడి కేంద్రాల నందు అన్ని పనులను, రికార్డులను, సేవలను మొబైల్ లేదా ఇంటర్నెట్ ద్వారా నిర్వహించడం మరియు పుస్తకాలలో రాసుకునే బదులు డేటాను భద్రపరచడం, సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నందు నమోదు చేయాలని అదేవిధంగా అపార్ ఐడి క్రియేషన్, మరియు ఆభా ఐడి క్రియేషన్ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మొబైల్ యాప్ లో అప్డేట్ చేయాలని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో 3 సంవత్సరముల నుండి 6 సంవత్సరముల వరకు సెల్ఫ్ ఆధార్ కలిగి ఉన్న పిల్లలకు అపార్ ఐడి క్రియేషన్ చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ అన్నారు.అపార్ ఐడి అనగా ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ- వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి అని రిజిస్టర్ చేయడం ఆపార్ ఇది భారతదేశంలోని విద్యార్థులందరికీ, ఒక ప్రత్యేకమైన 12 అంకెల ఐడి ఇవ్వబడుతుందాని ఈ ఐడి విద్యార్థి స్కూల్ నుండి యూనివర్సిటీ వరకు చదివిన అన్ని అర్హతలు, పరీక్షల ఫలితాలు, సర్టిఫికెట్లు, కోర్సులు అన్నీ ఒకే చోట డిజిటల్ గా నమోదు చేస్తుందని మొదటి గా1. విద్యార్థి ప్రొఫైల్- విద్యార్థి చదువు చరిత్ర మొత్తం ఒకచోట ఉంటుంది. 2. నకిలీ సర్టిఫికెట్ల నివారణ- అన్ని సర్టిఫికెట్లు డిజిటల్ గా రిజిస్టర్ అవుతాయి 3. అన్ని విద్యార్హతలు ఒకే ఐ డి తో లింక్ అవుతాయి 4. అపార్ ఐడి పొందుటకు తల్లిదండ్రుల సమ్మతి (కన్సెంట్ )తప్పనిసరిగా అవసరం అపార్ ఐడి వల్ల లాభాలు ఆమె వివరించారు. 1. ఒకే ఐడీ తో జీవితాంతం విద్యార్థుల రికార్డులు లభిస్తాయి 2. సర్టిఫికెట్లు కోల్పోయినా డిజిటల్ గా అందుబాటులో ఉంటాయి, దీనివల్ల చదువుకు సంబంధించిన అన్ని రికార్డులు ఒకే చోట భద్రంగా ఉంటాయి అబా -అనగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఇది 14 అంకెల డిజిటల్ హెల్త్ ఐడి ు మొబైల్ ఓ టి పి లేదా ఆధార్ ఓ టి పి తో వెరిఫికేషన్ జరుగుతుంది దీని ద్వారా ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించిన డాక్టర్లు, హాస్పిటల్స్, పరీక్షలు రిపోర్టులు, మెడికల్ హిస్టరీ అన్నీ ఒకే డిజిటల్ ప్లాట్ ఫామ్ లో భద్ర పరచబడతాయని అదేవిధంగా ఆభా యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే 1. ఒకే డిజిటల్ హెల్త్ రికార్డ్ -ఎక్కడ పరీక్ష చేయించినా, ఎక్కడ ట్రీట్మెంట్ తీసుకున్న రిపోర్టులు ఆభా ఖాతాలో సేవ్ చేయబడతాయని 2. డాక్టర్లకు సులభతరం - రోగి గత హెల్త్ రికార్డ్స్ చూసి చికిత్స అందించగలరని

అపార్ ఐడి క్రియేట్ చేయుటకు , మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు గల పిల్లల తల్లిదండ్రులను, లేదా సంరక్షకులను అంగన్వాడి సెంటర్ కు హాజరయ్యేలా చూడవలెనని సూపర్వైజర్ అన్నారు. క్రియేట్ చేయుట కొరకు కమ్యూనిటీ, లబ్ధిదారులు వారి యొక్క ఆధార్ కార్డుతో హాజరయ్యేటట్లు చూడండి, హాజరైన వారికి ఆభా క్రియేట్ చేయండి ( ఆధార్ నెంబర్ కు మొబైల్ నెంబర్ కచ్చితంగా లింక్ అయి ఉండవలెను)

పై రెండు యాక్టివిటీస్ నిర్వహించిన తర్వాత ప్రతి అంగన్వాడి సెంటర్ నుండి జనాందోళన డాష్ బోర్డు నందు డేటా ఎంట్రీ/ఫోటోలు అప్లోడ్ చేయవలెను ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, నిర్మల, కుమారి, నాగలక్ష్మి, కళావతి, గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## మలేరియా సబ్ యూనిట్ అధికారుల సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఈ.బి.దేవి.




అనంతపురం,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారుల అత్యవసర సమావేశం శనివారము జరిగినది. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి తో పాటు జిల్లా మలేరియా అధికారి ఓబులు పాల్గొని పలు ఆదేశాలు ఇచ్చారు ముఖ్యంగ జిల్లా సబ్ యూనిట్ అధికారులందరూ ఆశ, ఏఎన్ఎం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు మరియు వైద్యాధికారులతో సమన్వయం చేసుకుంటూ డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జ్వరాలను అరికట్టడానికి గ్రామ సచివాలయ మరియు వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో తరచు డెంగీ కేసులు నమోదవుతుండడంతో ఇప్పటినుండి అయినా జాగ్రత్త వహించి క్షేత్రస్థాయిలో పర్యటించి ఆంటీ లార్వా మరియు దోమల నియంత్రణకు స్ప్రేయింగ్ మరియు ఫాగింగ్ చర్యలు చేపట్టాలని అదేవిధంగా జ్వరం బాధితులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపి సత్వరమే అవసరమైన చికిత్స తీసుకునేటట్లు చూడాలని ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఈ బి దేవి ముఖ్య అతిథిగా హాజరై ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు తమ ఆసుపత్రులలో జ్వరంతో చేరిన రోగుల నుండి సీరం శాంపిల్స్ సేకరించి డెంగు నిర్ధారణ కొరకు ఎలిసా పరీక్ష చేయుటకు అనంతపురం వైద్య కళాశాలలోని మైక్రో బయాలజీ లేబరేటరీ కి తప్పక పంపించాలని చెపుతూ నగరంలోని అన్ని ల్యాబ్ ల టెక్నీషియన్లతో ఒక గ్రూపును తయారు చేసి సబ్ యూనిట్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు అదేవిధంగా గుత్తి గుంతకల్ మరియు తాడిపత్రి ఆసుపత్రులలో మ్యాక్ ఎలిసా పరీక్షలు జరిగేటట్లు చూడాలని జిల్లా మలేరియా అధికారి మరియు సబ్ యూనిట్ అధికారులకు ఆదేశించారు జ్వర శాంపుల్స్ పంపని ప్రైవేటు ఆసుపత్రులపై, ల్యాబ్ ల పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, అనంతపురం,గుత్తి, తాడిపత్రి, కళ్యాణదుర్గం,రాయదుర్గం సబ్ యూనిట్ అధికారులు, సూపర్వైజర్లు రమేష్ శ్రీధర్ మూర్తి,మధు పాల్గొన్నారు

AP 4PG 21 09 2025 SUNDAY qxp_Layout 1 21-09-2025 06:17 AM Page 2



## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి



యాడికి ,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం యాడికి మండల కేంద్రములో అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి ఎంపీపీ బొంబాయి ఉమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో శశికళ తదితర నాయకులు అధికారులతో కలిసి పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొంబాయి ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండు అనురాధ, ఎంపీటీసీ సభ్యులు వెంకట నాయుడు, ఏవో నాగేశ్వర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం సీతారామాంజనేయులు, ఉపాధ్యాయులు శ్రీనివాస యాదవ్ తదితర ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



యాడికి ,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ మరియు వ్యవసాయ అధికారులు శనివారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పలు ఎరువుల దుకాణాల్లో రికార్డులను పరిశీలించగా ఒక దుకాణంలో రికార్డులు సరిగా లేని లక్షా 85 వేల రూపాయల ఎరువులకు అమ్మకపు నిలిపివేత ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత సృష్టించిన, ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ డిఎస్పి ఎం నాగభూషణం, విజిలెన్స్ ఏవో వాసు ప్రకాష్, విజిలెన్స్ ఎస్సై నరేంద్రభూపతి, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా పాల్గొన్నారు


## మీనుగ ఆనంద్, గత నాలుగు రోజులు గా కనబడుటలేదు



కూడేరు ,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన మీనుగా ఆనంద్ 40 సంవత్సరాలు, గత నాలుగు రోజుల నుండి ఇంటి నుండి 17వ తేదీ బయలుదేరి వెళ్లాడని తిరిగి ఇంతవరకు సొంత ఊరికి గాని బంధువుల గ్రామాలకు గాని తిరిగి రాలేదని వారి బంధువులు భార్య, కూడేరు పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజుకు ఫిర్యాదు చేయడంతో తప్పిపోయినట్లు గా కేసు నమోదు చేయడం జరిగింది సిఐ రాజు విలేకరులు తెలియజేశారు. అతని కలర్ నల్లగా ఉంటాడని, హైట్ 5,5 గా తెలిపారు, ఆచూకీ తెలిసినవారు, 7799668859, 9959656932, 9515529282 ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలుపవలసిందిగా ఆనంద్ బంధువులు వారి స్నేహితులు కోరుతున్నారు.

## కేజీబీవీ నందు ఈ పాల్ అడాప్టివ్ లర్నింగ్ కార్యక్రమాన్ని సందర్శించిన ఎంఈఓ -2



కూడేరు ,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అమలవుతున్న పాల్ పర్సనాలిజెడ్ అడాప్టివ్ లెర్నింగ్ కార్యక్రమాన్ని శనివారం రోజున ఎంఈఓ-2 సాయి కృష్ణ సందర్శించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 6 నుంచి 9 తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ మరియు గణితం సబ్జెక్టులలో వారి యొక్క బోధన స్థాయిని విద్యార్థులే స్వయంగా తెలుసుకొని ఈ పాల్ కార్యక్రమం ద్వారా తమ స్థాయిని మెరుగుపరుచుకోవచ్చు మండల విద్యాధికారి-2 సాయి కృష్ణ తెలుగు చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ ఉమాదేవి, మండల విద్యాధికారి సాయికృష్ణ విద్యార్థినిలు ఉన్నారు,

## చోళసముద్రం గ్రామ సచివాలయం నందు మొక్కల నాటిన స్థానిక సర్పంచ్



కూడేరు ,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామ సచివాలయం నందు మొక్కల నాటే కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు మరియు స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి, తెదేప మండల కన్వీనర్ మురళి హాజరయ్యారు. అనంతరం గ్రామ సచివాలయం ఆవరణం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణే బాధ్యతగా మొక్కల నాటారు. వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకున్నట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి, టిడిపి మండల కన్వీనర్ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ సోమశేఖర్, సచివాలయ సిబ్బంది. మరియు స్థానిక తెదేపా నాయకులు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు మండల కేంద్రంలోని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




కూడేరు, సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కూడేరు మండల కేంద్రంలోని స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున గ్రామ సర్పంచ్ మీనుగా లలితమ్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై పాఠశాల విద్యార్థినిలతో కలిసి మానవహారంగా ఏర్పడి ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ, ఎన్ఆర్జిఎస్ ఏపీవో, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ మన ఇంటి పరిసర ప్రాంతాల్లో మరియు బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రత పాటించాలని ప్రతి ఒక్కరూ చెత్త చెదారం వ్యర్థపదార్థాల కు కొద్ది సమయం కేటాయించి మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ సంకల్పానికి అందరూ కట్టుబడి ఉండాలని స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్రప్రదేశ్ సాధించేదిగా ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని అప్పుడే మన పరిసర ప్రాంతాల పరిశుభ్రతతో పాటు మనమంతా ఆరోగ్యంగా ఉండగలమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నేనుగా లలితమ్మ ఎంపీడీవో కుల్లాయి స్వామి, డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, ఏపీవో పోలేరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, వారి సిబ్బంది. పాఠశాల పిడి అక్కులప్ప, హౌసింగ్ ఏఈ అశోక్, విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

## కమ్మూరులో పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం



కూడేరు, సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా శనివారం పశు వులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని పశు వైద్యాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ పి ప్రేమ్ చంద్ (సంయుక్త సంచాలకులు అనంతపురం) మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధులు మరియు బాహ్యపరాన్న జీవుల వలన పశు వులలో కలిగే అనర్థాలను మరియు ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో జరుగుతున్నటువంటి గాలికుంటు వ్యాధి టీకాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు ఆ తర్వాత పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో పశు వులకు 90 శాతం కచ్చితంగా ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారిత వీర్యం అందుబాటులో ఉందన్నారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పశువులకు ఉచితంగా వైద్యంతో పాటు పశువులకు కావలసిన ఉచిత మందులను అందించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పశు వులకు బాహ్య పరారన్న మందును పశువులకు పిచికారి చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్న రంగారెడ్డి , డాక్టర్ పి ప్రేమ్ (సంయుక్త సంచాలకులు అనంతపురం) డాక్టర్ వెంకటేష్ ( ఈవో డి ఎల్ డి ఓ ) సహాయక సంచాలకులు డాక్టర్ పద్మనాభం ,సుబ్రహ్మణ్యం పశు వైద్యులు, పి శ్రీనివాసులు జె శ్రీకాంత్,పశు వైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ ఇమ్రాన్ భాష, ఏ హెచ్ ఏ లు రామాంజనేయులు ,దామోదర్, రాఘవయ్య ,భవాని ,ఓఎస్ విజయలక్ష్మి, ఎం ఎస్ డి ఎగ్జిక్యూటివ్ నారాయణస్వామి మరియు ,మాజీ సర్పంచ్ ఎర్రి స్వామి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర , స్థానిక టిడిపి నాయకులు జిలాన్, ఓబయ్య, ఎర్రి స్వామి డీలర్, ఎర్రయ్య, రమేష్, ఎర్రి స్వామి మరియు పాడి రైతులు పాల్గొన్నారు

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మొక్కలు నాటిన టిడిపి నాయకులు



ఆత్మకూరు,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు తెదేపా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం రోజున స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ మరియు గ్రామ సచివాలయ అధికారుల మరియు కేజీబీవీ విద్యార్థినిలతో కలిసి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి గ్రామ సచివాలయం ఎదురుగా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీతో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించిన అనంతరం ఎస్డబ్ల్యూపిసి ఆవరణ నందు స్వచ్ఛందంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, నాయకులు పలమాసి సూర్యనారాయణ, కందుల ఓబుళపతి, శ్రీనివాసులు రెడ్డి, అంకే ఆనంద్, బాబా, గాలి నరసింహులు, గుజ్జుల రవి, అక్కులప్ప, కేజీబీవీ ప్రిన్సిపల్ లీమరోస్ కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరై స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

## కూడేరు లోని పలు గ్రామాలలో పర్యటించిన ఉద్యానవన శాఖ అధికారిని యామిని



కూడేరు ,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలంలో శనివారం రోజున ఉద్యానవన శాఖ అధికారిని యామిని కూడేరు, అంతరగంగా, చోళసముద్రం, జల్లిపల్లి గ్రామాల్లో పామాయిల్ తోటలను పరిశీలించారు. అనంతరం పామ్ ఆయిల్ పంట సాగు, ఉపయోగాలు, ప్రతికూలతలు, ప్రయోజనాలు, వాటి సంరక్షణ, అంతరపంట యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. మరియు ప్రభుత్వం నుంచి పామ్ ఆయిల్ మొక్కలను 100% సబ్సిడీలతో రైతులకు ఎం.కె గ్రూప్ కంపెనీ ద్వారా పామాయిల్ పంట సాగు చేయాలనుకున్న రైతులకు ఉచితంగా ఈ పామాయిల్ మొక్కలను ఇవ్వడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన సద్వినియోగం చేసుకోవాలని పామ్ ఆయిల్ మొక్కలను నాటుకున్న రైతులకు ప్రభుత్వం నుంచి ఒక హెక్టార్ కు 5250/- చొప్పున రైతుల అకౌంట్లో 4 సంవత్సరాల వరకు జమ చేయడం జరుగుతుందిని హెచ్ ఓ యామిని అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ హెచ్ ఓ యామిని,ఎం కె ఆగ్రోటెక్ కంపెనీ ప్రతినిధి జే. సుమంత్ మరియు దుర్గ ప్రసాద్ , రైతులు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి






యాడికి ,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ ఓ ఆర్ డి శశికళ, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడుతో కలసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, ప్రధాన రహదారికి ఇరువైపులా, తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో డంపింగ్ యార్డ్ సమీపంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, అలాగే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షణ చేసి పచ్చదనాన్ని పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండు అనురాధ, ఏవో నాగేశ్వర్ రెడ్డి, విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ గుండా నారాయణస్వామి, బీసీ సెల్ మండల కన్వీనర్ తిరంపురం నీలకంఠ, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, గండికోట లక్ష్మణ్, రహంతుల్లా, ధ్రువ నారాయణ, బద్దెల రాముడు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ప్రభుత్వ అధికారులు



కూడేరు, సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-1 ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణే బాధ్యతగా మొక్కల నాటే కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ, మండల తెదేపా నాయకులు హాజరై అధికారులతో కలిసి మొక్కల నాటారు. వాటి సంరక్షణ బాధ్యతను కూడా అధికారులు తీసుకున్నట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ , ఎంపీడీవో కుల్లాయి స్వామి, డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణ, పంచాయతీ సెక్రటరీ రమాదేవి, ఏపీవో పోలేరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్ వారి సిబ్బంది. మండల తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ కొత్తపల్లి బొమ్మయ్య, సన్నీరప్ప గారి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తోపుదుర్తి ఇందిరా ప్రియదర్శిని (ఇందిరమ్మ) జన్మదిన వేడుకలు



ఆత్మకూరు, సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం తోపుదుర్తి, రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుమార్తె ఇందిరా ప్రియదర్శిని పుట్టినరోజు వేడుకలు అనంతపురంలోని తన స్వగృహంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ అభిమానులు ఇందిరా ప్రియదర్శిని కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారి ఆకాంక్షించారు.

## రాకెట్ల పిహెచ్సిలో స్వచ్ఛ్ ఆంధ్ర ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమం




ఉరవకొండ, సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వచ్ఛ ఆంధ్ర-ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమం డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్ విద్యార్థుల పి ఈ టి ఆనంద్, ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రంలో శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. ఆరోగ్య సిబ్బంది మొక్కలు నాటారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఆంధ్ర ప్రదేశ్ ను ఆరోగ్య ఆంధ్రగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగరంగాయ్య , డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ ఎం డి .షఫీ సూపర్వైజర్ , శేఖర్ , గౌస్, పీరా , చాంద్ బాషా, మొదలగు వారు పాల్గొన్నారు

## ఇప్పేరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం



కూడేరు ,సెప్టెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణే బాధ్యతగా మొక్కల నాటే కార్యక్రమానికి పాఠశాల స్కూల్ చైర్మన్ పెద్ద రాజులు స్థానిక తెదేపా నాయకులు హాజరై ఉపాధ్యాయులతో కలిసి మొక్కల నాటారు. వాటి సంరక్షణ బాధ్యతను కూడా ఉపాధ్యాయులు తీసుకున్నట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పెద్ద రాజులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినీలు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 21 09 2025 SUNDAY qxp_Layout 1 21-09-2025 06:17 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్స్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్స్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవిందనే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com